నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్యసేవలు

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నర్సమ్మను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, అక్టోబర్ 3: జనగామ నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బచ్చన్నపేట ఎంపీటీసీల పోరం మండల మాజీ అధ్యక్షుడు దూడల కనుకయ్య తల్లి నర్సమ్మ నీలిమ దవాఖానలో చికిత్స పొందుతుండగా గురువారం ఎమ్మెల్యే పరామర్శించారు. వైద్యసేవలపై ఆరా తీసిసి మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఐదేళ్లు ప్రజలకు వైద్యసేవలు అందించడానికి వెనుకంజ వేయబోమన్నారు. ప్రజలు ఉచితంగా వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఇక్కడ అన్ని ప్రైవేటు దవాఖానల కంటే మెరుగైన చికిత్స అందిస్తున్నామన్నారు. ప్రతి రోజూ అనేక మంది పేదలు వచ్చి సేవలు పొందుతున్నారని, ఎన్ని కోట్లు ఖర్చయినా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానన్నారు. జనగామ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తూనే ఉన్నామని చెప్పారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ దూడల కనుకయ్య ఉన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన రాజయ్య



సోమయ్య పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న రాజయ్య

లింగాలఘనపురం, అక్టోబర్ 3: మండలంలోని నేలపోగులలో బీఆర్ఎస్ లింగాలఘనపురం మండల నాయకుడు గుగ్గిళ్ల హరికృష్ణ తండ్రి సోమయ్య (80) మృతి చెందగా, అతడి కుటుంబాన్ని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య గురువారం పరామర్శించారు. సోమయ్య పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గువ్వల రవి, ఉడుగుల భాగ్యలక్ష్మి, గట్టగల్ల శ్రీహరి, గాదెపాక విష్ణు ఉన్నారు.

రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు

సోమనర్సయ్య స్తూపం వద్ద నివాళులర్పించిన నాయకులు

పాలకుర్తి, అక్టోబర్ 3: చరిత్రలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మహత్తరమైనదని, ఆ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేస్తామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో సాయుధ పోరాట యోధుడు జీడి సోమనర్సయ్య స్తూపం వద్ద వారి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని కోరారు. పాలకుర్తి ప్రాంతానికి విప్లవ పోరాట స్ఫూర్తి ఉందన్నారు. కార్యక్రమంలో జీడీ రవి, జీడీ సోమేశ్వర్, అశోక్, సంతోష్, జీడీ లక్ష్మి, ఉమ పాల్గొన్నారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

శ్రీనివాస్ (ఫైల్)

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 3: మండలంలోని తానేదార్‌పల్లికి చెందిన ఆకుల శ్రీనివాస్ (55) అప్పుల బాధతో మనస్తాపానికి గురై ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ జీ వేణు తెలిపారు. కల్లుగీత కార్మికుడైన శ్రీనివాస్ రూ.8లక్షలు అప్పు చేశాడని, అవి ఎలా తీర్చాలో తెలియక గురువారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి కుమారుడు ఆకుల నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కనకారెడ్డి

బచ్చన్నపేట, అక్టోబర్ 3: ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతి ఒక్కరూ పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనుకారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని తమ్మడపల్లిలో బాబు అధ్యక్షతన నిర్వహించి పార్టీ మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, నాయకులు ఎల్లయయ, ఆశోక్, రవి, సిద్దయ్య, రమేశ్, రాజయ్య, మల్లయ్య, కిష్టయ్య, శ్వేత, శ్రీలత, రేణుక, ఎల్లమ్మ, పద్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

DASARA OFFER
★Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.
NT-333073

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

7న ఐద్వా జిల్లా మహాసభ

జనగామ చౌరస్తా, అక్టోబర్ 3: అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా మహాసభను ఈ నెల 7న జనగామలోని విజయ మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇర్రి అహల్య, ఎండీ షబానా తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, విశిష్ట అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశాలత హాజరవుతారని, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మూడేళ్లుగా ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలపై ఈ మహాసభలో చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారన్నారు. సంఘం పట్టణ అధ్యక్షురాలు బండ రమాదేవి, జిల్లా కమిటీ సభ్యులు కల్యాణి, భవానీ, వరలక్ష్మి, శ్రీలత, దేవమ్మ పాల్గొన్నారు.

మహిళకు తీవ్ర గాయాలు

తరిగొప్పుల, అక్టోబర్: బైక్‌పై నుంచి పడి మహిళకు తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో గురువారం జరిగింది. స్థానికులు, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి కథనం ప్రకారం.. మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో ఏఎన్ఎం అన్నపూర్ణ విధులు నిర్వర్తించి రోజు మాదిరిగా తరిగొప్పులకు బైక్‌పై వెళ్తుండగా చీర కొంగు వీల్‌లో చిక్కుకొని కింద పడడంతో రెండు కాళ్లు విరిగి, తీవ్ర గాయాలయాయి. వెంటనే జనగామ ఏరియా దవాఖానకు తరలించగా, మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లినట్లు వారు తెలిపారు.

పకడ్బందీగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- జనగామ, రఘునాథపల్లి మండలాల్లో సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్

జనగామ చౌరస్తా: జిల్లా కేంద్రంలోని 24వ వార్డులో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, అక్టోబర్ 3 : జిల్లాలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం జనగామలోని 24వ వార్డుతో పాటు రఘునాథపల్లి మండలం కన్నాయపల్లిలో కొనసాగుతున్న సర్వేను కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కొత్తగా ఫ్యామిలీ డిజిటల్ కార్డులను జారీ చేస్తుందని తెలిపారు. దానిలో భాగంగా పైలెట్ ప్రాజెక్ట్ కింద జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎంపిక చేసిన పలు గ్రామాల్లో సర్వే ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు నమోదు చేసే క్రమంలో అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబంలోని వ్యక్తుల పేర్లు, జెండర్, పుట్టిన తేదీ, వయసు, కుటుంబ పెద్దతో ఉన్న సంబంధం, ఆధార్ నంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా నమోదు చేసి, ప్రతిరోజు కనీసం 50 కుటుంబాల సర్వే చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీత గడువులోగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

సర్వే పక్కాగా నిర్వహించాలి

రఘునాథపల్లి: అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పూర్తిస్థాయిలో పక్కాగా జరగాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం మండలంలోని కన్నాయిపల్లి, మాదారం గ్రామాల్లో సర్వే ప్రారంభమైంది. పైలెట్ ప్రాజెక్టు కింద కన్నాయిపల్లిలో 196 కుటుంబాలు, మాదారంలో 178 కుటుంబాల సర్వే చేపట్టారు. కన్నాయిపల్లి సర్వే తీరును కలెక్టర్ రిజ్వాన్ బాషా పరిశీలించి అధికారులకు సలహాలు సూచనలు చేశారు. ఈ సర్వేలో కుటుంబ సభ్యులందరి వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఒక్కో గ్రామంలో అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారని అధికారులు తెలిపారు. సర్వేలో తహసీల్దార్ ఎం ముక్తాబ, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీవో వెంకటేశ్వర్లు, డీఎల్పీవో వెంకటరెడ్డి, ఆర్పీలు సాయిబాబా, కిశోర్, ఎంఆర్ శరత్, పంచాయతీ కార్యదర్శులు అంతగల్ల కుమార్, భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉమ్మగోని సరిత, యాట మంగమ్మ, నిర్మల, అరూరి సత్తమ్మ, ఉనుగోని రాకేశ్ ఉన్నారు.

ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

జనగామ చౌరస్తా: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని ప్రెస్టన్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన డీఎస్సీ 2024 ఉపాధ్యాయ అభ్యర్థుల ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాల పరిశీలన కేంద్రాన్ని గురువారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎక్కడా లోటుపాట్లకు అవకాశం ఇవ్వకుండా సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం డీఈవో రాము మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థుల కోసం రెండు కౌంటర్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు, తెలుగు, హిందీ పండిట్, పీఈటీలకు వేర్వేరుగా మూడు కౌంటర్ల చొప్పున ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తంగా 514 మంది అభ్యర్థులకు జిల్లాలో ఇప్పటి వరకు 422 మంది సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మిగతా అభ్యర్థులు శుక్రవారం హాజరయ్యే అవకాశం ఉన్నదని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిశీలకురాలు విజయలక్ష్మి, విద్యాశాఖ అధికారులు శ్రీధర్, మెరుగు రామరాజు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : అదనపు కలెక్టర్

జనగామ రూరల్, అక్టోబర్ 3: అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించేందుకు నూతనంగా కుటుంబ డిజిటల్ సర్వే నిర్వహిస్తున్నదని జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని పెద్దతండా(వై)లో డిజిటల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని సర్వేలో నమోదు చేస్తామని, వారి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. డీసీ సుహాసిని, జడ్పీసీఈవో సరిత, ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్ కుమార్, ఎంపీవో రఘురామ కృష్ణంరాజు, పంచాయతీ కార్యదర్శి మనోహర్‌స్వామి పాల్గొన్నారు.

పాలకుర్తిలో డిజిటల్ కార్డు సర్వే ప్రారంభం

పాలకుర్తి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డులు అందజేయనున్న నేపథ్యంలో గురువారం మండలంలోని రాఘవాపురంలో అధికారులు సర్వేను ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో అధికారులు ఇంటింటా సర్వే చేశారు. తొలిరోజు గ్రామంలో 182, చీమాలబాయి తండాలో 158 కుటుంబాల సర్వే చేశారు. ఈ సర్వేను జేసీ రోహిత్‌సింగ్ పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు.సేష్టన్‌ఘన్‌పూర్ ఆడ్డీవో వెంకన్న, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఆర్ఐ రాకేశ్ పాల్గొన్నారు.

'చలో తొర్రూరు'ను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న దయాకర్

దేవరుప్పుల, అక్టోబర్ 3: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రూ.2లక్షల రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం చేపట్టిన చలో తొర్రూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు అన్నారు. గురువారం మండలకేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు తీగల దయాకర్ మాట్లాడారు. తొర్రూరులో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ తొర్రూరులో నియోజకవర్గ స్థాయి రైతు మహా ధర్నా చేపడుతామని, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. 10 వేల మంది రైతులు, బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు, మహిళలు, ప్రజాప్రతినిధులు హాజరై ప్రభుత్వ చేతగాని తనాన్ని ఎండగడతారని పేర్కొన్నారు.ధర్నాకు దేవరుప్పుల మండలం నుంచి 2వేల మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. మండల నాయకులు పల్లా సుందరరాం రెడ్డి, బస్వ మల్లేశ్, కొల్లూరు సోమయ్య, ఆలకుంట్ల యాదగిరి, రంగయ్య, బానోత్ నవీన్‌నాయక్, గొడిశాల భిక్షపతి, కే మధుకర్, చింత నరేందర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

బచ్చన్నపేట, అక్టోబర్ 3: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు. గురువారం బచ్చన్నపేట జీపీ, బస్టాండ్, ప్రధాన చౌరస్తా వద్ద కళాబృందం సభ్యులు గట్టగళ్ల సంజీవ, పిన్నింటి రత్నం, కేకే, రాజ్ ఆధ్వర్యంలో పాటల ద్వారా ప్రజలను చైతన్యపర్చారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ వస్తే స్పందించొద్దని, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

రోడ్డుపై ధర్నా చేస్తున్న పాంనూర్ గ్రామస్తులు

విద్యుత్ సమస్య పరిష్కరించాలని ధర్నా

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 3: మండలంలోని పాంనూర్ గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం గ్రామస్తులు రోడ్డుపై ధర్నా చేశారు. గ్రామంలో శివునిపల్లి సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా చేసినప్పుడు ఎలాంటి సమస్య ఉండేది కాదని, ఇప్పుడు ఉప్పుగల్లు సబ్ స్టేషన్ నుంచి కరెంట్ సరఫరా చేస్తుండడంతో సమస్య ఏర్పడిందన్నారు. బుధవారం బతుకమ్మ పండుగ అయినప్పటికీ కరెంటు లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామని గ్రామస్తులు తెలిపారు. తమ గ్రామానికి తిరిగి శివునిపల్లి సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఒగ్గు రాజు, అన్వర్ పాషా, పొన్న భీరయ్య, పొగాకు కుమారస్వామి, శివారెడ్డి, తాళ్లపల్లి రంజిత్, మోడం శంకర్ పాల్గొన్నారు.

సమస్యను పరిష్కరించిన అధికారులు : విద్యుత్ అంతరాయం విషయం తమ దృష్టికి రాడంతో ప్రత్యేక లైన్ ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరించినట్లు ట్రాన్స్‌కో ఏడీ వంశీకృష్ణ తెలిపారు. ఇప్పటి వరకు వ్యవసాయ బావులకు సంబంధించిన డీటీఆర్‌ను ఉపయోగించే వారమని, నేడు సుమారు రూ.2 లక్షలతో 14 స్తంభాల నుంచి నూతనంగా మేయిన్ వైరు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించామన్నారు. డీఈ గడ్డం గణేశ్‌తో కలిసి నూతన లైన్ ఏర్పాటుకు పరిశీలించామని, ఇక పాంనూర్‌లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడదన్నారు. డీఈ గణేశ్, ఏఈ శివకుమార్, లైన్‌ఇన్‌స్పెక్టర్ పెద్దిరెడ్డి పాల్గొన్నట్లు ట్రాన్స్‌కో ఏడీ తెలిపారు.

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

చెన్నూరులో మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి, అక్టోబర్ 3: మండలంలోని చెన్నూరులో బీఆర్ఎస్ కార్యకర్త కారుపోతుల అంజయ్య మృతి చెందగా, అతడి మృతదేహంపై గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా తొర్రూరుకు చెందిన పార్టీ గ్రామఅధ్యక్షుడు రాంరెడ్డి తల్లి మృతి చెందగా ఆమె మృతేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. విస్నూర్‌లో సీనియర్ కార్యకర్త ఈదునరి వెంకన్న తండ్రి మల్లయ్య మృతి చెందంగా, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పస్నూరి నవీన్, సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, కారుపోతుల వేణు, కారుపోతుల వెంకటయ్య, పూస్కరి కళింగరావు, ఎండీ నజర్ ఉన్నారు.

అంతర్జాతీయ ఎక్సలెన్స్ అవార్డుకు డాక్టర్ భాస్కర్‌పవార్ ఎంపిక

భాస్కర్ పవార్

జనగామ, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): యునైటెడ్ హెరిటేజ్ అర్ట్స్ అండ్ కల్చర్ మలేషియన్ (యూహెచ్ఏసీ) సంస్థ ఎక్సలెన్స్ అవార్డుకు తెలంగాణ నుంచి నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర డిప్యూటీ చైర్మన్ డాక్టర్ వాంకుడోత్ భాస్కర్ పవార్ ఎంపికయ్యారు. ఈ నెల 5న థాయిలాండ్‌లో జరిగే అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానిస్తూ యూహెచ్ఏసీ మలేషియన్ ప్రతినిధులు లేఖ పంపారు. 20 ఏళ్లుగా వివిధ రంగాల్లో భాస్కర్‌పవార్ చేస్తున్న సామాజిక సేవలు, కన్స్యూమర్ రైట్స్, ప్రచారాలు, అవగాహన సదస్సులు, బాడీ బిల్డింగ్, స్టంట్స్, తైకొండో వంటి మార్షల్ అర్ట్స్, మల్టీ వరల్డ్ రికార్డు హోల్డర్, విద్యార్థి రాజకీయాలకు ప్రభావితం చేసేలా, అప్పటి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సంస్కృతి, సంప్రదాయ, కళలు, బంజారా సంస్కృతి, సంప్రదాయం సహా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. అన్ని రంగాల్లో దాదాపుగా వందకు పైగా అవార్డులు పొందిన ఆయన సేవలను గుర్తించి మలేషియన్ ప్రతినిధులు ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేశారు. థాయిలాండ్‌లోయునైటెడ్ హెరిటేజ్ అర్ట్స్ అండ్ కల్చర్ సదస్సులో పాల్గొని పై అంశాలపై ప్రసంగించి అవార్డు అందుకోనున్నారు. ఈ ఎంపికకు కృషి చేసిన మలేషియన్ ప్రతినిధులు, ఎన్‌సీఆర్‌సీ నేషనల్ చైర్మన్ డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరావు, ఎన్‌సీఆర్‌సీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలామాస శ్రీకాంత్‌గౌడ్‌కు భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

కళాకారుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న సమ్మయ్య

దేవరుప్పుల, అక్టోబర్ 3: రోడ్డు ప్రమాదంలో గాయలై చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన ప్రముఖ చిందుయక్షగాన కళాకారుడు పిల్లిట్ల చంద్రమౌళి మృతదేహానికి చిందుయక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య నివాళులర్పించారు. చంద్రమౌళి స్వగ్రామం యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం సోమారంకు వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓఆర్చి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కళామతల్లి గొప్ప కళాకారుడిని కోల్పోయిందని, అతడు లేని లోటు తీర్చలేనిదన్నారు. కార్యక్రమంలో కళాకారులు పిల్లిట్ల మహేశ్వర్, పిన్నింటి దాసు, పిల్లిట్ల ముకుందం, మందపల్లి చంద్రమౌళి, పిల్లిట్ల చక్రపాణి, గడ్డం స్వామి, సంజీవ, హిమగిరి, పశుపతి, సోమరాజ్, రాజలింగం, శ్రీనివాస్, సాయిలు, చిరంజీవి, మురళీకృష్ణ, మూర్తి లింగం, శ్యాంసుందర్, కనకయ్య, శుభంగం, మహేందర్, కిష్టయ్య, వెంకటయ్య, బాబు ఉన్నారు.

'రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్'కు విద్యార్థుల ఎంపిక

నక్షత్ర

మహేశ్

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 3: మండల కేంద్రంలోని హోలీ క్రాస్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న నలిమెల మహేశ్, నక్షత్ర విద్యార్థులు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఫాదర్ వెల్‌ఫ్రెడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 29న మండలంలోని చాగల్లులో నిర్వహించిన జిల్లా స్థాయి జూనియర్ బాలబాలికల షూటింగ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఫాదర్లు జోజి, భరత్, ఆంటోని, పీఈటీ చందర్ అభినందించారు.

బచ్చన్నపేట ఎస్సైగా హమీద్

ఎస్సై హమీద్

బచ్చన్నపేట, అక్టోబర్ 3: బచ్చన్నపేట ఎస్సైగా ఎస్‌కే హమీద్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎస్సై సతీశ్ ఐటీ కోర్‌కు బదిలీ కాగా, వీఆర్‌లో ఉన్న హమీద్ బదిలీపై వచ్చారు. ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలున్నా నేరుగా పోలీస్‌స్టేషన్‌కు రావొచ్చని, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తామని వెల్లడించారు. కానిస్టేబుల్లు, సిబ్బంది ఎస్సైకి స్వాగతం పలికారు. అదేవిధంగా ఎస్సై హమీద్‌ను వివిధ పార్టీలకు చెందిన నాయకులు కలిసి, శాలువాతో సన్మానించారు. వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, నాయకులు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, నరేందర్, షబ్బీర్, జావీద్, సందీప్‌గౌడ్, మాధవరెడ్డి, హరీశ్, ఎల్లయ్య, భాస్కర్, కర్రె నరేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, నాయకులు ఎన్ బాలకిషన్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఎన్ శ్రీనివాస్, కే మహాత్మాచారి, నరేశ్, శ్రీనివాస్, జీ సందీప్, సిద్దులు ఉన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

జనగామ రూరల్, అక్టోబర్ 3: గ్రామాల్లో తాగునీటి సమస్యకు సత్వర పరిష్కారం చూపాలని మిషన్ భగీరథ ఎస్ఈ కృష్ణయ్య అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో తాగునీటి సహాయకులకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. తాగునీటి సరఫరా, లీకేజీల నివారణకు మరమ్మతులపై శిక్షణ ఇచ్చారు. ఇంట్రా ఈఈ శ్రీకాంత్, గ్రిడ్ ఈఈ రాజయ్య, మిషన్ భగీరథ ఏఈ ప్రేమలత పాల్గొన్నారు.

తమ్మడపల్లి(ఐ)కి బస్సు, రోడ్డు సౌకర్యం కల్పించాలి

జఫర్‌గఢ్, అక్టోబర్ 3: మండలంలోని తమ్మడపల్లి(ఐ) గ్రామానికి బస్సు, రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామ మహిళలు గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరారు. హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో తమ్మడపల్లి(ఐ) మాజీ సర్పంచ్ గాదెపా